సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

90324 97123

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

కుటుంబ సభ్యుల చెంతకు వృద్ధురాలు



కాంతమ్మను అల్లుడికి అప్పగిస్తున్న ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు

సీతమ్మధార: అరకు మండలం పాడువా గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ కాంతమ్మ (70)కు ముగ్గురు కూతుళ్లు. ఐదేళ్ల నుంచి మాన సిక వ్యాధితో బాధపడుతోంది. వైజాగ్‌లో కూతురు, అల్లుడి దగ్గరికొచ్చి వాళ్లతో గొడవ పడి ఇల్లు వదిలేసి రైల్వే స్టేషన్లో భిక్షాటన చేస్తూ బతుకుతోంది. సమాచారం తెలుసుకున్న ఏయూటీడీ రెగ్యులర్ రెస్క్యూ టీం ఈమెను గుర్తించి టీఎస్ఆర్ మహిళా షెల్టర్‌కు తరలిం చారు. శ్రద్ధా ఫౌండేషన్ ద్వారా చికిత్స జరుగు తుండగానే అల్లుడు రమేష్‌కి కబురు పెట్టి రప్పించారు. మందులు ఎలా వాడాలో చెప్పి ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు సమక్షంలో కాంతమ్మను అల్లుడు రమేష్‌కు అప్పగించారు.

పారిశుధ్య పనుల నిర్వహణ



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న జెడ్సీ మల్లయ్య నాయుడు, సీఐ జీడీ బాబు

అల్లిపురం: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవ స్థానం పరిసర ప్రాంతాల్లో మురుగు కాలువలు దుర్వాసన వెదజల్లుతున్నాయని భక్తులు ఫిర్యాదు చేశారు. దీంతో జోన్-4, జోనల్ కమిష నర్ మల్లయ్య నాయుడితో కలిసి వన్‌టౌన్ సీఐ జీడీ బాబు దగ్గరుండి మంగళవారం క్లీన్ చేయిం చారు. దేవస్థానం పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ చేపట్టడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

వార్డు సమస్యల పరిష్కారానికి వినతి



జెడ్సీని కలిసిన పద్మావతి, లింగం శ్రీనివాస్

అల్లిపురం: జీవీఎంసీ 34వ వార్డు సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ తోట పద్మావతి జోన్-4, జోనల్ కమిషనర్ మల్లయ్యనా యుడుని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె వార్డు సీనియర్ నాయకుడు లింగం శ్రీనివా స్‌తో కలిసి జెడ్సీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె వార్డులో నిర్మా ణంలో ఉన్న కల్యాణ మండపాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, గెడ్డలో పూడికలు తొలగించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జెడ్సీ తెలిపారు.

లిఫ్ట్ గోతిలో పడి ఛత్తీస్‌గఢ్ బాలునికి గాయాలు

అల్లిపురం: లిఫ్ట్ గోతిలో పడి ఛత్తీస్‌గఢ్ బాలుడు తీవ్ర గాయాల పాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. మహారాణిపేట పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కిషన్ జయనేతన్, కిల్మన్‌ద్రూ, శౌర్య ఠాకూర్, దాకేష్ ద్రూలు పాఠశాలలకు సెలవు కావటంతో నగరానికి వచ్చి జగదాంబ దరి ఒక హోటల్లో హోటల్లో దిగారు. సాయంత్రం రూమ్ నుంచి లిఫ్ట్ దగ్గరకు వెళ్లారు. లిఫ్ట్‌లో ఎక్కిన తర్వాత అది ఫోర్త్ ఫ్లోర్‌లో ఆగిపో వటంతో కిందకు దిగారు. తర్వాత సగం తెరుచుకుని ఉన్న లిఫ్ట్ డోర్ చూసి లిఫ్ట్ వచ్చిం దని భావించి కిషన్ జయనేతన్ లిఫ్ట్‌లో అడుగు పెట్టాడు. దీంతో ఫోర్త్ ఫ్లోర్ నుంచి కిం దకి పడిపోయాడు. ఈ ఘటనలో అతను తీవ్ర గాయాలకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. లాడ్జి యాజమాన్యం నిర్లక్ష్యం, లిఫ్ట్‌ను సక్రమంగా నిర్వహించకపోవటం వల్లనే ప్రమాదం సంభ వించిందని అతని సహచరులు మహారా ణిపేట పోలీసులకు తెలిపారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ సౌత్
✆ 7997958342, 9912440606

క్రిస్మస్ కాంతులు

దక్షిణలో ముస్తాబైన చర్చిలు
ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు



క్రిస్మస్‌కు సిద్ధమైన మహారాణిపేటలో గల సెయింట్ ఆంథోనీ చర్చి

దాబాగార్డెన్స్: పాతనగరంలో క్రిస్మస్ శోభ వెల్లి విరుస్తోంది. ఇక్కడ చర్చిలు, ఇళ్లు అందంగా ముస్తాబయ్యాయి. వేడుకలు ప్రారంభం కావ డానికి నెలరోజుల ముందు నుంచే క్రైస్తవుల ఇళ్లలో క్రిస్మస్ ట్రీ కనిపిస్తుంది. చర్చిల్లో కూడా నెల ముందు గానే క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసి భక్తులను వెలుగు లోకి నడిపిస్తారు. క్రిస్మస్ రోజున ఒకరికి ఒకరు గ్రీటింగ్స్ చెప్పుకుని, బహుమతులు ఇచ్చి అభినంద నలు తెలుపుకుంటారు. ఈ పండగకు ఉన్న విశిష్టత దృష్ట్యా వ్యాపారులు అన్ని రకాల వస్తువులను విని యోగదారులకు అందుబాటులో ఉంచారు. నగరం లోని వివిధ షాపులతో పాటు ప్రముఖమైన చర్చిల వద్ద దుకాణాలు ఏర్పాటు చేశారు. గ్రీటింగ్ కార్డ్స్, క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ తాత బొమ్మలు, గంటలు, మేరీమాత ప్రతిమలు, వెల్‌కం బోర్డులు, రంగురం గుల విద్యుత్ తోరణాలు (సీరియల్ సెట్స్), పేపర్ రిబ్బన్లు, బంతులు, శాంతాక్లాజ్ మాస్కులు ఇలా క్రిస్మస్‌కు వినియోగించే ప్రతి వస్తువును దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. జగదాంబ, దాబాగార్డెన్స్, పూర్ణామార్కెట్, టౌన్‌కొత్తరోడ్డు, రీడింగ్‌రూమ్, కురుపాం మార్కెట్ తదితర ప్రాం తాల్లో వీటి అమ్మకాలు జోరుగా సాగాయి.

అర్ధరాత్రి నుంచి ప్రార్థనలు..

క్రిస్మస్ సందర్భంగా బుధవారం అర్ధరాత్రి నుంచి పలు చర్చిల్లో ప్రార్థనలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇంగ్లీషు, తెలుగు భాషల్లో రెండు సార్లు ప్రార్థనలు చేయనున్నారు. అదే విధంగా సాంస్కృ తిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చిన్నారులు ముస్తాబవుతున్నారు. బుధవారం ఉదయం 9, 11 గంటలకు ప్రార్థనలు నిర్వహించనున్నట్లు కల్వరి బాప్టిస్ట్ చర్చి ప్రతినిధులు తెలిపారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు సిద్ధం..

అల్లిపురం: నియోజకవర్గం పరిధిలో అల్లిపురం, సౌత్ జైలురోడ్డులో గల కల్వరి బాప్టిస్ట్ చర్చి, జగదాం బ దరి ట్రినిటీ లూథరన్ చర్చి, సెయింట్ ఆంథోని చర్చి, కొత్తరోడ్డులో గల లండన్ చర్చిలతో పాటు అల్లిపురం, కొబ్బరితోట, చలువతోటలో గల చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరం గా అలంకరించారు.



విద్యుత్ అలంకరణలో జ్ఞానాపురంలోని పునీత పేతురు చర్చి

కారు చీకట్లో కాంతి రేఖలా క్రీస్తు జననం..

కంచరపాలెం: ఏసుక్రీస్తు ప్రపంచానికి వెలుగు ప్రసా దించే ప్రభువని, అంధకారంలో నడిచే వారికి కాంతి రేఖగా నిలుస్తారని రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్‌ప్ర కాశ్ పేర్కొన్నారు. మంగళవారం అర్ధరాత్రి జ్ఞానా పురం పునీత పేతురు ప్రధాన దేవాలయంలో జరి గిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. క్రీస్తు ప్రవచించిన సర్వమానవ సమానత్వాన్ని, ప్రేమ తత్వాన్ని అందరూ అలవర్చుకోవాలని ఆయన ఉద్బోధించారు. అంతకు ముందు దివ్య బలిపూజ సమర్పణ, ప్రత్యేక ప్రార్థనలు, క్రిస్మస్ కేరల్స్, ఆధ్యాత్మిక ప్రసంగాలు, దైవ సందేశం, క్రిస్మస్ పాటలు, నృత్యాలు, సంగీత విభావరి వంటివి నిర్వహించారు. జ్ఞానాపురం పునీత పేతురు చర్చి, పారిస్ పాస్టిల్ కౌనిల్స్ (పీపీసీ) సంయుక్త అద్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మంగళ వారం ఉదయం 4 గంటలకు కొవ్వొత్తుల ర్యాలీతో నవదిన ప్రార్థనలు ముగిశాయి. కొండవీధిలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో చర్చి ఫాదర్ రెవరెండ్ జాన్‌ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలను ముగించారు. క్రీస్తు రాక కోసం ప్రజలు భక్తిశ్రద్ధలతో మెలగాలన్నారు.



క్రిస్మస్ ట్రీ వద్ద శాంతాక్లాజ్ వేషధారణలో చిన్నారి

రవీంద్రభారతి స్కూల్లో..

అల్లిపురం: టూటౌన్ సమీపంలో గల రవీంద్రభారతి స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ ఎంఎస్ మణి ముందుగా విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల చిన్నారులు శాం తాక్లాజ్, జోసెఫ్, దేవదూతల వేషధారణతో ఆహుతులను ఆకట్టుకున్నారు. పాఠశాల సీజీఎం జీఆర్ వసంత, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, చిన్నా రులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రత్యేక వేషధారణలో రవీంద్రభారతి విద్యార్థులు

విద్యుత్ మోతపై పోరుబాటకు సిద్ధం కండి

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు వాసుపల్లి పిలుపు



పార్టీ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

దాబాగార్డెన్స్: కరెంటు చార్జీల బాదుడుపై ఈ నెల 27న పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు వైఎ స్సార్‌సీపీ చేపట్టనున్న పోరుబాటకు సిద్ధం కావాలని నియోజకవర్గ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి పిలు పునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆశీల్‌మెట్టలో గల తన కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రజలపై వేల కోట్ల విద్యుత్ భారం మోపుతున్న కూటమి ప్రభుత్వంపై నిరసన గళం వినిపించాలన్నారు. అసలు కరెంటు చార్జీలు పెంచబోమన్న చంద్రబాబు వినియోగదారులే కరెంట్ అమ్మేలా చేస్తామని ప్రగ ల్భాలు పలికి, అధికారంలోకి వచ్చాక పేదలపై కరెం ట్ చార్జీల భారం మోపడం ఎంత వరకు సమం జసమని ప్రశ్నించారు. ఆరు నెలలు తిరగకుండానే ప్రజలపై బాదుడే బాదుడుతో నడ్డి విరుస్తున్న చంద్ర బాబుకు ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని వాసు పల్లి హెచ్చరించారు. నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయం వద్ద ప్రజల తరఫున ప్రజలతో కలిసి నిర్వహించనున్న భారీ ర్యాలీని విజ యవంతం చేయాలన్నారు. అనంతరం కరెంటు చార్జీలు తగ్గించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేస్తామని వాసుపల్లి వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, కార్పొరేటర్లు తోట పద్మావతి, చెన్నా జానకీరామ్, మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, పార్టీ నాయకులు సనపల రవీంద్రభరత్, సకలా భక్తుల ప్రసాద్, ముజీబ్‌ఖాన్, పలు వార్డుల నాయ కులు పీతల వాసు, అలపన కనకరెడ్డి, దశమంతుల మాణిక్యాలరావు, డి. బాపూ ఆనంద్, ముత్తాబత్తుల రమేష్, మాసిపోగు రాజు, ఎర్నిమాంబ ఆలయ చైర్మన్ లండా రమణ, లింగం శ్రీను, దశమంతుల చిన్ని, సాగర్, బెవర మహేష్, కోన శంకర్, తాడి రవి తేజ, కోరాడ సురేష్, బుల్లెట్ రవి, వాసుపల్లి రాజు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి



అమ్మవారికి పూజలు చేస్తున్న మేయర్ హరి వెంకటకుమారి దంపతులు

దాబాగార్డెన్స్: మార్గశిర మాసోత్సవాల 23వ రోజు మంగళవారం కనకమహాలక్ష్మి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి ఉదయం 5 నుంచి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం టౌన్ కొత్తరోడ్డు సమీపాన గల జగ న్నాథస్వామి ఆలయంలో 2500 మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్ర మంలో ఆలయ ఈవో కె. శోభారాణి, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలోమేయర్ దంపతులు..

మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, శ్రీనివాస్ దంపతులు మంగళవారం సిరులతల్లి కనకమహా లక్ష్మి అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు కనకమహాలక్ష్మిని మార్గశిర మాసంలో దర్శించుకుంటే సిరిసంపదలతో పాటు సకల పాపాలు నశించి మానసిక ప్రశాంతత, ఆరోగ్యం సమకూరుతాయని తెలిపారు. విశాఖ నగ రాభివృద్ధి జరగాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్టు మేయర్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్ తదితరులు

దాబాగార్డెన్స్: మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కు మార్ కార్యాలయంలో మంగళవారం క్రిస్మస్ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ప్రేమను పంచ డమే క్రీస్తు సందేశమన్నారు. ఏ మతమైనా, గ్రంథ మైనా దేవుని కృపలో మనుషులంతా ఒక్కటేనని తెలియజేస్తున్నాయన్నారు. భగవద్గీత, కురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలుగా భావించి మేనిఫె స్టోను 99.9 శాతం అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని చెప్పారు. నేడు ప్రజల్ని నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టలేక సతమతమవుతుందని వాసుపల్లి ఎద్దేవా చేశారు. జగనన్న రామ రాజ్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండేవారని, నేడు ఒక్క పథకం కూడా చేతికి రాక పేదలు పండగ చేసుకోవడంలో కూడా వెనుకంజలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, కార్పొరేటర్లు తోట పద్మావతి, చెన్నా జానకీ రామ్, పార్టీ నాయకులు సనపల రవీంద్రభరత్, ముజీబ్‌ఖాన్, పీతల వాసు, కనకరెడ్డి, దశమంతుల మాణిక్యాలరావు, బాపూ ఆనంద్, ముత్తాబత్తుల రమేష్, మాసిపోగు రాజు, లండా రమణ, లింగం శ్రీను, దశమంతుల చిన్ని, భాను, వసర్ల బుజ్జి, బోర శ్రీనివాసరెడ్డి, సాగర్, బెవర మహేష్, కోన శంకర్, తాడి రవితేజ, కోరాడ సురేష్, బుల్లెట్ రవి, వాసుపల్లి రాజు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డికి సమస్యలపై వినతి



ఎంపీ విజయసాయిరెడ్డికి క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలుపుతున్న కోడిగుడ్ల శ్రీధర్

కంచరపాలెం: నగరానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆ ర్డినేటర్ విజయసాయిరెడ్డికి జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం పరిధిలో పలు సమస్యలపై వార్డు కార్పొ రేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నేతృత్వంలో మంగళవారం వార్డు వైఎస్సార్‌సీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ వినతిపత్రం అందజేశారు. ముందుగా విజయసా యిరెడ్డిని సత్కరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం వార్డులో గత ఆరేళ్ల నుంచి మద్యం దుకాణాలు లేకుండా ఎంతో కృషి చేశామని, కూటమి ప్రభుత్వంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ ప్రజలు ఉద్యమిస్తున్నారని, దీనికి సహ కరించాలని కోరారు. కూటమి నాయకులు వార్డులో దళారీ వ్యవస్థ నడిపిస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వినతి పత్రం లో పేర్కొన్నారు.

అమిత్‌షాపై చర్యలకు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు

మహారాణిపేట: అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కలెక్టర్ ఎం.ఎస్.హరేందిర ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పెదపెంకి శివప్రసాదరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్క ర్‌ను పార్లమెంట్‌లో కించ పరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి విశాఖ జిల్లా కలెక్టర్ ద్వారా విన్నవించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బోని కృష్ణ, కదిరి రాము, పార్టీ నాయకులు భాగం గోపాలరావు, భీమరశెట్టి విశ్వనాథం, జిల్లా ఇన్‌చా ర్జి అన్వేష్, ప్రధాన కార్యదర్శి అరుగుల ధనుంజ యరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అతుకంశెట్టి రామచంద్రరావు, కోశాధికారి పెద్దాడ కనకమ హాలక్ష్మి, జిల్లా కార్యదర్శి నందికోళ్ల అప్పారావు, గాజువాక ఇన్‌చార్జి అప్పలరాజు, పెందుర్తి ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, పెందుర్తి అధ్యక్షుడు తాతారావు, ఎస్.రమేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్ నెట్ ఉద్యోగులను తొలగించడం అన్యాయం

అల్లిపురం: ఫైబర్ నెట్ ఉద్యోగులను తొలగించడం అన్యాయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ ఒక ప్రకట నలో తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి హయాంలో పని చేశారనే అక్కసుతో ప్రస్తుత చైర్మన్ జీవీరెడ్డి 410 మంది ఫైబర్‌నెట్ ఉద్యోగులను తొలగించడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డా యన్నారు. తక్షణమే వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన కోరారు.

శివాజీ స్ఫూర్తి కేంద్రం దేశానికే గర్వకారణం

సీతమ్మధార : శ్రీశైలంలో శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రం ఏర్పాటుకు వడ్లమూడి రామ్మోహనరావు చేసిన కృషి ఎనలేనిదని పలువురు వక్తలు కొని యాడారు. ప్రపంచంలో మరెక్కడా శివాజీకి లభిం చని గౌరవం, ఆయన పేరుమీద స్మారక కేంద్రం శ్రీశై లంలో ఉండడం దేశానికే గర్వకారణమన్నారు. గురు ద్వారా సమీపంలోని ఓ హోటల్‌లో శ్రీ శివాజీ స్మారక కేంద్రం 50వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్లమూడి రామ్మో హనరావు సోదరుడు వడ్లమూడి బ్రహ్మానందరా వును ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ మహా రాజ్ స్మారక కేంద్రం 50వ వార్షికోత్సవం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రామ్మోహనరావును స్ఫూర్తిగా తీసుకుని దేశహితానికి అందరూ పనిచే యాలన్నారు. శివాజీ మహారాజ్, స్వామి వివేకానం ద వంటి మహనీయుల జీవిత చరిత్ర వింటేనే ఎం తో స్ఫూర్తి కలుగుతుందన్నారు. శివాజీ మెమో రియల్ కమిటీ సెక్రటరీ రఘురామయ్య మాట్లా డుతూ 1973 నుంచి రామ్మోహనరావుతో కలిసి నడిచామన్నారు. డాక్టర్ వడ్డి విజయ సారథి మాట్లా డుతూ శివాజీ స్ఫూర్తి కేంద్రం ఏర్పాటులో రామ్మోహ నరావు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

ప్రతి రోజూ ఒక సేవా కార్యక్రమం చేపట్టండి

దాబాగార్డెన్స్: ప్రతి ఒక్కరూ ఆత్మ సంతృప్తితో ఆనం దమయ జీవనం గడపాలని పోలీస్ కమిషనర్ శం ఖబ్రత బాగ్చీ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళ వారం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవి ద్యాలయం ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీ మాట్లాడుతూ ప్రతి రోజూ ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించాలన్నారు. అలా సహాయం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా, ఉంటానన్నారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, దయతో ముందుకు సాగాలన్నారు. వైద్యపరంగా జర్నలిస్టు లకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన న్నారు. కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబు, బ్రహ్మకు మారీస్ ప్రతినిధి బీకే రామేశ్వరి, ఆర్. నాగరాజు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల పోరాటానికి సంఘీభావం



ఎస్ఈ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిటు నాయకులు

దాబాగార్డెన్స్: కేంద్ర బీజేపీ ప్రభుత్వం విద్యుత్ రం గాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలు వేగ వంతం చేసిందని, చండీఘడ్‌లో విద్యుత్ డిస్కం లను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుందని సిటు జిల్లా ప్రధాన కార్య దర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ ఆరోపించారు. ప్రైవేటీకర ణకు వ్యతిరేకంగా అక్కడ విద్యుత్ కార్మికులు చేస్తున్న పోరాటానికి సిటు విశాఖ జిల్లా కమిటీ సంఘీభావం తెలుపుతోందన్నారు. విద్యుత్ డిస్కంల ప్రైవే టీకరణ ఆపాలని, స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని కోరుతూ సిటు ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఈ కార్యాలయం వద్ద నిర సన చేపట్టారు. ఈ సం దర్భంగా కుమార్ మాట్లాడుతూ చండీఘడ్ రాష్ట్ర డిస్ట్రిబ్యూషన్ కార్పొ రేషన్‌ను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ అయిన ఎమినేం ట్ ఎలక్ట్రిసిటీ కంపెనీకి అమ్మకానికి ఈ నెల 4న చం డీఘడ్ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింద న్నారు. ఈ కార్యక్రమంలో సిటు జిల్లా కార్యదర్శి పి. మణి, ఎం. సుబ్బారావు, యూఎస్ఎన్ రాజు, పి. వెంకట్రావు, జి. అప్పలరాజు, వి. కృష్ణారావు, జి. పోలేశ్వరరావు, కె. కుమారి, అనపర్తి అప్పారావు, చంటి, చంద్రశేఖర్, వై. రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

విశాఖ విద్య : ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనే ఏయూ అథ్లెటిక్స్ పురుషులు, మహిళల జట్లను మంగళవారం ఎంపిక చేశారు. ఈ సందర్భం గా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఈఎన్ ధనుంజయ రావు అథ్లెటిక్స్ జట్లను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఇంటర్ యూనివర్శిటీ క్రీడల్లో ప్రతిభ సాధించి వర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకే షన్ ఆచార్య ఎన్వీ జయమోహన్, జట్టు కోచ్ గవర్న మెంట్ డిగ్రీ కళాశాల పీడీ ఎస్.అప్పా రావు, గణేష్ పాల్గొన్నారు.

సరోగసీ దరఖాస్తుల పరిశీలన



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట: సరోగసీ కోసం వచ్చిన దరఖాస్తు లను పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు కోరారు. మంగళవారం కేజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయ సమావేశ మందిరంలో సరోగసీ మెడికల్ బోర్డు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరోగసీ తల్లి వివరాలు, ఆరోగ్య పరిస్థితి పూర్తిగా పరిశీలించాలన్నారు. సరోగసీ కోరుకుంటున్న వారి అర్హత పత్రాలు, విధి విధానా లను కమిటీ సభ్యులకు అందజేశారు. కేజీహెచ్ గైన కాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.వి.ఎస్.ఎం.సంధ్యాదే వి, పిల్లల వార్డు విభాగాధిపతి డాక్టర్ బి.చక్రవర్తి సరోగసీ సరోగసీ కోసం వచ్చిన వారి అర్హతలు పరిశీలించారు. డాక్టర్ బి.చక్రవర్తి సరోగసీ చేసుకునే వారిని కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు తీసుకు న్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి డాక్టర్ బి.ఉమావతి, జిల్లా మీడియా విస్తరణాధికారి (డెమో) బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా

మహారాణిపేట: మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలని అడిగిన మహిళా సెక్యూరిటీ గార్డుల పట్ల దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించిన సూపర్‌వై జర్ దుర్గాప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని సీఐ టీయూ జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద సెక్యూరిటీ గార్డులు ధర్నా నిర్వహించారు. అనం తరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పిం చి పరిస్థితిని వివరించారు. సూపర్‌వైజర్ దుర్గాప్ర సాద్ వ్యవహార శైలి మొత్తం కేజీహెచ్‌కు చెడ్డపేరు తెచ్చే విధంగా ఉందని, మహిళా సెక్యూరిటీ గార్డు లను కించపరిచిన అతనిపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరారు. దీనికి స్పందించిన సూపరింటెం డెంట్ స్పందిస్తూ సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపడతామని, వేతనాలు చెల్లించే విధంగా పైఅధికా రులతో మాట్లాడుతామని సూపరింటెండెంట్ హామీ ఇచ్చినట్లు సీఐటీయూ నాయకులు తెలి పారు. ఈ ధర్నాలో సీఐటీయూ నాయకులు వై. రాజు, ఎం. సుబ్బారావు, చంద్రశేఖర్, పి.మణి, సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు

మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ శివానంద్ తదితరులు

మహారాణిపేట: కేజీహెచ్ ఆవరణలో మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు కోసం మంగళవారం స్థలపరిశీలన జరిగింది. జాతీయ హెల్త్ కమిషన్ సీనియర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ కె.సంతోష్‌కుమార్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి అవసరమైన నిధులు ఖర్చు చేయడానికి సుషెన హెల్త్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. మదర్స్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన రూ. ఒక కోటి 50 లక్షలు ఖర్చు చేయ డానికి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. వచ్చే ఏడాది జనవరి 5న సుషెన హెల్త్ ఫౌండేషన్‌తో కేజీహెచ్ ఎంవోయూ కుదుర్చుకుంటుందని కేజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ తెలి పారు. తల్లి పాలు అమృతం-డబ్బా పాలు నిషేధం అనే నినాదంతో మదర్స్ మిల్క్ బ్యాంక్‌ను స్థాపించ నున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగ ళవారం బ్రోచర్‌ను జాతీయ హెల్త్ కమిషన్, సీని యర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ కె.సంతోష్‌కు మార్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానం ద్, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్.చక్రవ ర్తి, సుషెన హెల్త్ ఫౌండేషన్‌కు చెందిన డాక్టర్ చౌదరి, డాక్టర్ రత్నకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా కమిషన్ సభ్యులు పిల్లల వార్డులో పలు విభాగా లను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

వినియోగదారుల్లో చైతన్యం అవసరం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా రవాణా అధికారి అప్పలనాయుడు తదితరులు

అల్లిపురం: వినియోగదారుల్లో చైతన్యం అవసరమని వినియోగదారుల ఫోరం-1 చైర్మన్ తనూజారెడ్డి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం మం గళవారం ఏయూ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమ య్యాయి. కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపకులు ఎంవీఎల్ నాగేశ్వర రావు, ఆహార భద్రత విభాగం ఎఫ్‌సీవో నందజి, లీగల్ మెట్రాలజీ విభాగానికి చెందిన రామారావు, జాతీయ చైర్మన్ ఫౌండర్ నాగేశ్వరరావు, ఏపీ స్టేట్ చైర్మన్ బల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనూజారెడ్డి మాట్లాడుతూ షేవింగ్ క్రీమ్‌పై ఒక రూపాయి అదనంగా వేసి వినియోగదారుడికి అమ్మ డంతో వినియోగదారులు ఫోరంలో ఫిర్యాదు చేయడం తో ఆయనకు కౌన్సిల్‌లో న్యాయం జరిగిందన్నారు. ఈ ఘటనపై రూ.10 వేలు అపరాధ రుసుం పడిందని ఆమె తెలిపారు. ఏపీ స్టేట్ ఆపరేషన్, అబ్జర్వర్ అవినా ష్, వాసు, మీడియా విభాగం జాతీయ చైర్మన్ ఎం.కమ ల్‌కుమార్, శ్రీధర్, పృథ్వీ రాము, ప్రకాష్ అప్పలరాజు, మధు, నాగాల రాజేష్, కన్నబాబు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో..

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మంగళవారం జాతీయ వినియో గదారుల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ద్వారకా బస్‌స్టేషన్‌లోని జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారి బి.అప్పలనాయుడు కాంప్లెక్స్‌లో గల దుకా ణదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఎంఆర్‌పీ ధర లకు మాత్రమే విక్రయాలు జరపాలని కోరారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జి.సత్యనారాయణ, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పీబీఎంకే రాజు, పర్సనల్ ఆఫీసర్ జె. తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ జి. శ్రీధర్, ద్వారకా బస్‌స్టేషన్‌లో గల దుకాణాలు, హోటళ్ల యజమానులు పాల్గొన్నారు.

విశేషంగా ధూప పాశురం

సీతంపేట : ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా అక్కయ్యపాలెం శ్రీలలితాపీఠంలో ధూప పాశురం విశేషంగా విన్నవించారు. శ్రీభూ, నీలా సమేత కల్యాణ వేంకటేశ్వరునికి భక్తులు ధూప హారతి సమర్పించి, పాశురం విన్నవించారు. ముందుగా సుప్రభాతం, స్వామి అమ్మవార్లకు అర్చన, బాలభ ోగం నివేదించారు. ప్రసాద నివేదన అనంతరం నక్షత్ర హారతి సమర్పించారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.